APTEL/25/A0055

న్యూస్ నేడు

newsnedu.com

ఆదివారం, ఫిబ్రవరి 15 2026

సంపుటి : 01 ● సంచిక : 326 ● పేజీలు : 8 ● వెల రూ.4/-

తెలుగు దిన పత్రిక

# సకుటుంబ సమేతంగా కనులవిందు

- గుంటూరు, విజయవాడ పార్లమెంటు సెగ్మెంట్ల ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు
- వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం



**అమరావతి , న్యూస్ నేడు :** ప్రజాప్రతినిధులంతా సకుటుంబంగా తరలిరావడంతో మధ్యాహ్నం వేళ ఆత్మీయ కలయిక కనుల-విందు-గా జరిగింది. ఉండవల్లి నివాసంలో శనివారం మధ్యాహ్నం గుంటూరు, విజయవాడ పార్లమెంటు నియోజకవర్గాల పరిధి ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, వారి కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేష్ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. కుటుంబసభ్యులను స్వాగతించిన లోకేష్, వారితో ఆత్మీయంగా మాట్లాడారు. చిన్నపిల్లలతో కబుర్లు చెబుతూ సరదాగా గడిపారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు, రాజకీయాలకు దూరంగా కుటుంబ విషయాలు, బాగోగులు, విద్య, క్రీడల గురించిన అర్థవంతమైన చర్చలు సాగాయి. చదువు, కెరీర్ ఒక్కటే జీవితం అని అందరూ భావిస్తున్నారని, స్పోర్ట్స్ కూడా కెరీర్ గా పిల్లలు ఎంచుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని లోకేష్ సూచించారు. అంతా కలిసి ఒకేచోట భోజనం చేస్తూ, మాట్లాడుకున్నారు. మొత్తం నాయకులంతా తమ కుటుంబాలతో తరలి రాగా ఆహ్లాదకరమైన వాతావరణంలో వనభోజనాల్లా కనుల-విందు-గా సాగింది. లీడర్లు తనకు ఇచ్చిన వినతుల లేటెస్ట్ స్టేటస్ రిపోర్టులను లోకేష్ స్వయంగా వారికి అందజేశారు. తన నియోజకవర్గమైన మంగళగిరి చేనేతను ప్రమోట్ చేయడంలో ఏ ఒక్క అవకాశాన్నీ వదలని మంత్రి నారా లోకేష్.. ప్రజాప్రతినిధుల కుటుంబసభ్యులకు మంగళగిరి చేనేత చీరలు కానుకగా అందించారు. ఈ ఆత్మీయ కలయికకు గుంటూరు ఎంపీ - కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ , పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ (తెనాలి-జనసేన), ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ), ధూళిపాళ్ల నరేంద్రకుమార్ (పొన్నూరు), బూర్ల రామాంజనేయులు (ప్రత్తిపాడు), గల్లా మాధవి (గుంటూరు వెస్ట్), నసీర్ అహ్మద్ (గుంటూరు ఈస్ట్), ఆలపాటి రాజేంద్రప్రసాద్ (ఎమ్మెల్సీ), విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యేలు తంగిరాల సౌమ్య (నందిగామ), శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట), వసంత వెంకట కృష్ణప్రసాద్ (మైలవరం), కొలికపూడి శ్రీనివాసరావు (తిరువూరు), బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్) , గద్దె రామమోహన రావు (విజయవాడ ఈస్ట్), పంచుమర్తి అనురాధ (ఎమ్మెల్సీ) కుటుంబసభ్యులతో హాజరయ్యారు.

# శివరాత్రి రోజున 1.50 లక్షల మంది భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

**శ్రీశైలం/ నంద్యాల, న్యూస్ నేడు:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు శ్రీశైలానికి తరలివచ్చే అవకాశమున్న నేపథ్యంలో అన్ని శాఖల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి తెలిపారు. శనివారం నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను ఆమె స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శివరాత్రి రోజున సుమారు 20 గంటల వ్యవధిలో భక్తులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా దర్శనం చేసుకునే విధంగా సమగ్ర ప్రణాళిక అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. భక్తులు అర్ధగంట వ్యవధిలోనే శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవస్థానం లో స్వామివారి, అమ్మవార్ల దర్శనం పూర్తి చేసుకునేలా క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లు, ప్రసాద పంపిణీ వ్యవస్థలను సమర్థవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. దర్శనం అనంతరం భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం రోజున దాదాపు 80 వేల మంది భక్తులు స్వామి

మిగతా 2వ పేజీలో..



# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

**అమరావతి,ఫిబ్రవరి14** :2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్‌ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న మీ కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ

మిగతా 2వ పేజీలో..



# సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టించేలా 2026-27 బడ్జెట్..

### మంత్రి టీజీ భరత్



**కర్నూలు, న్యూస్ నేడు:** శాసనసభలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడంతో పాటు సంక్షేమాన్ని పరుగులు పెట్టించేలా ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. బడ్జెట్‌పై ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యార్థుల నుండి రైతులు, వ్యాపారులు, పేదలు, మహిళలు, బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ, అన్ని సామాజిక వర్గాల వారికి ఎంతో ప్రయోజనం చేకూర్చేవిధంగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ ఉందని పేర్కొన్నారు. ఆర్థిక లోటు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు పెద్దపీట వేశామన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంతో నష్టం జరిగిందని, సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అభివృద్ధిలో రాష్ట్రం ఎంతో ముందుకెళ్తోందన్నారు. అమరావతి నిర్మాణంతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బడ్జెట్‌లో రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ కోసం రూ.30,000 కోట్లు కేటాయించడం గొప్ప నిర్ణయమని పేర్కొన్నారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానం అమలుచేయడం వల్లే పెట్టుబడుల్లో రాష్ట్రం ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అందరికీ అనుకూలమైందన్నారు.

# చంద్రబాబు దృష్టి కి మంత్రాలయం అభివృద్ధి, సమస్యలు

### మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

**మంత్రాలయం న్యూస్** నేడు : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధి, సమస్యలను తీసుకుని వెళ్లినట్లు మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ మాధవరం రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. శనివారం అమరావతి లో సచివాలయం లో చంద్రబాబు ను మర్యాద పూర్వకంగా కలిశారు. మంత్రాలయం నియోజకవర్గం అభివృద్ధే మా లక్ష్యమని ప్రజాసేవే మా ధ్యేయం ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి క్షుణ్ణంగా వివరించడం జరిగిందని తెలిపారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా స్పందిస్తూ మంత్రాలయం నియోజకవర్గ అభివృద్ధి నా బాధ్యత అని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# 16న ఎపికి వస్తున్న బిల్‌గేట్స్

### మూడుసార్లు ఎపికి రప్పించిన ఘనత నాదే

### సంజీవిని పథకం వస్తున్నారని వెల్లడించిన చంద్రబాబు



అమరావతి,ఫిబ్రవరి14: మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 16న సోమవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వస్తున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ప్రకటించారు. శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన భేటీలో సీఎం చంద్రబాబు ఈ విషయం వెల్లడించారు. 'ఎల్లుండి అమరావతికి బిల్ గేట్స్ వస్తున్నారు. బిల్ గేట్స్‌ను 3 సార్లు ఏపీకి తీసుకొచ్చిన ఘనత నాదే' అని సగర్వంగా ప్రకటించారు. తొలిసారి హైటెక్ సిటీ (హైదరాబాద్) కోసం, రెండోసారి విశాఖ అగ్రిటెక్ కోసం గేట్స్‌ను రప్పించానని, ఇప్పుడు సంజీవని పథకం కోసం పిలిపిస్తున్నామని వివరించారు. ఆరోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చే లక్ష్యంతో సంజీవని పథకం రూపొందుతోంది. బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో ఈ పథకం ద్వారా గ్రామీణ ఆరోగ్య సేవలు, వ్యాక్సినేషన్, మాతా శిశు సంరక్షణ వంటి అంశాల్లో పురోగతి సాధించాలని ప్రభుత్వం భావిస్తోంది. కాగా, సంజీవని పథకం అనేది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 2025లో ప్రవేశపెట్టిన టెక్నాలజీ ఆధారిత ప్రజా ఆరోగ్య కార్యక్రమం. ఇది రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్'గా మార్చడం, ప్రతి పౌరుడికీ డిజిటల్ హెల్త్ రికార్డులు, ముందస్తు రోగ నిర్ధారణ, ఉచిత, సులభ వైద్య సేవలు అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. డిజిటల్ హెల్త్ రికార్డులు: సంజీవని పథకం కింద ప్రతి ఒక్కరికీ డిజిటల్ హెల్త్ ప్రొ÷ల్/డిజిటల్ హెల్త్ కార్డ్ ఇస్తారు. ఇందులో వైద్య పరీక్షలు, చికిత్స చరిత్ర, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ రిపోర్టులు, వ్యాక్సినేషన్ రికార్డులు స్టోర్ అవుతాయి. మొబైల్ ఫోన్ ద్వారా డాక్టర్ అపాయింట్‌మెంట్లు బుక్ చేసుకోవచ్చు. క్యాష్‌లెస్, పేపర్‌లెస్ మాత్రమే కాకుండా తక్షణ సాయం అందుతుంది. ప్రతి కుటుంబానికీ సంవత్సరానికి రూ.2.5 లక్షల వరకు ఉచిత వైద్య చికిత్స (యూనివర్సల్ హెల్త్ కవరేజ్). అవసరమైతే ట్రస్ట్ ద్వారా అడ్వాన్స్‌డ్ ట్రీట్‌మెంట్ కోసం రూ.25 లక్షల వరకు సాయం అందించనున్నారు. ముందుగానే రోగాలను గుర్తించడం. ఉదాహరణకు 30 ఏళ్లు దాటిన వారికి, హై-రిస్క్ కేసులకు స్క్రీనింగ్. రాష్ట్రవ్యాప్తంగా 72.73 లక్షల మందికి 42 రకాల వైద్య పరీక్షలు (రక్త పరీక్షలు,

మిగతా 2వ పేజీలో..

# వైయస్ షర్మిల రెడ్డి గారి పర్యటనలో స్వల్ప మార్పులు

### డిసిసి అధ్యక్షులు బి క్రాంతి నాయుడు




ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి వైఎస్ షర్మిల రెడ్డి గారి 17 వ తేది కర్నూలు జిల్లా పర్యటనలో స్వల్ప మార్పులు జరిగాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బి క్రాంతి నాయుడు గారు తెలియజేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వెలువడిన పత్రిక ప్రకటనలో క్రాంతి నాయుడు గారు మాట్లాడుతూ షర్మిలమ్మ గారు పత్తికొండ మీటింగ్ అనివార్య కారణాలవల్ల రద్దు అయిందని, కోడుమూరు నియోజకవర్గం నందలి గార్గేయ పురంలో జరిగే కార్యక్రమం యధావిధిగా కొనసాగుతుందని ముందుగా షర్మిలా రెడ్డి గారు 17వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు కర్నూలు నగరము నందలి స్థానిక సి క్యాంపు సెంటర్ నందలి రాజీవ్ గాంధీ సర్కిల్ నందు పార్టీ పతాకమును ఆవిష్కరించిన అనంతరం గార్గేయపురంలో జరుగు రచ్చబండ కార్యక్రమంలో పాల్గొంటుందని క్రాంతి నాయుడు గారు తెలియజేశారు. ఈ మార్పును కాంగ్రెస్ శ్రేణులు గమనించి గార్గేయపురంలో జరుగు సమావేశమునకు కాంగ్రెస్ శ్రేణులు, రైతులు, ఉపాధి హామీ కూలీలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమమును విజయవంతం చేయాలని క్రాంతి నాయుడు గారు కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# శివరాత్రి రోజున 1.50 లక్షల మంది భక్తుల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు

**మొదటి పేజి తరువాయి..**

అమ్మవార్లను దర్శించుకోవడంతో పాటు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్వామివారి ప్రసాదం, దేవస్థాన భోజన వసతి అందించి సాఫీగా నిర్వహించగలిగామని కలెక్టర్ వివరించారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు భక్తులు ఇదే విధంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే దృష్ట్యా టోల్ గేట్ రుసుము మినహాయింపు, రాత్రి వేళల్లో ప్రయాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు.అటవీ మార్గంలో పాదయాత్రగా వచ్చే భక్తుల సౌకర్యార్థం 13 ప్రాంతాల్లో త్రాగునీరు, అన్నదానం, వైద్య సేవలు, చలువ పందిళ్లు తదితర సదుపాయాలతో స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అటవీ మార్గంలో ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందించేందుకు 7 అంబులెన్సులు, వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అవసరమైతే స్ట్రెచర్ల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించే చర్యలు కూడా చేపట్టినట్లు చెప్పారు. అటవీ ప్రాంతంలో ప్రయాణించే భక్తులు తగు జాగ్రత్తలు పాటిస్తూ శివనామస్మరణతో దర్శనం పూర్తి చేసుకుని సురక్షితంగా స్వస్థలాలకు చేరుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

**మొదటి పేజి తరువాయి..**

సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

## త్వరలో మంచి రోజులు వస్తాయి ధైర్యంగా ఉండండి

### మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



**మంత్రాలయం న్యూస్ నేడు :-** మనకు త్వరలో మంచి రోజులు వస్తాయని ధైర్యం ఉండాలని మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి మాజీ మంత్రి జోగీ రమేష్ కు ధైర్యం చేప్పారు. శనివారం విజయవాడ ఇబ్రహీంపట్నం లోని మాజీ మంత్రి జోగీ రమేష్ ను, ఆయన కుటుంబ సభ్యులను అదే విధంగా అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి పరామర్శించారు. ఇటీవల జరిగిన ఘటనలకు సంబంధించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరలోనే మంచి రోజులు వస్తాయని ధైర్యం చెప్పారు.

## "బీసీ సింహ గర్జన" పోస్టర్ల ఆవిష్కరణ



**హోళగుంద న్యూస్ నేడు:** ఆలూరు నియోజకవర్గం,కర్నూలు జిల్లా భారత చైతన్య యువజన (బిసివై)పార్టీ కర్నూలు జిల్లా బిసివై పార్టీ కన్వీనర్ ఎల్లార్తి వాల్మీకి అర్జున్ ఆధ్వర్యంలో బిసి సంఘం రాష్ట్ర నాయకులు అరికేర తిక్కస్వామి, కాంగ్రెస్ పార్టీ ఆలూరు మండల కన్వీనర్ మొలగవల్లి పూల రామాంజి, ,వాల్మీకి, సంఘం నాయకులు తిమ్మప్ప,అంజి,వడ్డే ఓబన్న నాగరాజు, బిసివై యువ నాయకులు నగరూరు సురేష్ ల చేతులమీదుగా ఆలూరు నియోజకవర్గం స్థానిక ఆర్?అండ్?బి గెస్ట్ హౌస్ నందు "బీసీ సింహ గర్జన"కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో 22 న జరిగే భారీ బహిరంగ సభకు తరలి రావాలని పిలుపునివ్వడం జరిగింది.ఎ.

## చంద్రశేఖర్ రెడ్డి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే



**ప్యాపిలి న్యూస్ నేడు:** ప్యాపిలి మండలంలోని జక్కసానిగుంట్ల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మహేష్ యాదవ్ తండ్రి చంద్రశేఖర్ రెడ్డి శనివారం మృతిచెందారు.విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ జక్కసానికుంట్ల గ్రామానికి చేరుకుని చంద్రశేఖర్ రెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ యాదవ్, సీమ సుధాకర్ రెడ్డి , బావిపల్లి సతీష్, ప్యాపిలి రామ్మోహన్ యాదవ్, నల్ల మేకలపల్లి రాజశేఖర్, కోదండ రామయ్య యాదవ్, ఆదిరెడ్డి, పి ఆర్ పల్లి నాగేశ్వరరావు, కొత్తకోట ధనుంజయ, ప్రకాష్ యాదవ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# దామోదరం సంజీవయ్య సేవలు ఎనలేనివి

### పబ్బతి శివప్రసాద్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు..



**నందికొట్కూరు, న్యూస్ నేడు:** మాజీ ముఖ్యమంత్రి కీ.శే దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివని నందికొట్కూరు మాల మహానాడు నాయకులు పబ్బతి శివ ప్రసాద్ అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణం మాల మహానాడు కార్యాలయంలో దామోదరం సంజీవయ్య 105 వ జయంతి వేడుకలను శివప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి మాల మహానాడు నాయకులు పూలమాలలతో నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంలోనే మొట్ట మొదటి తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని ఆయన సేవలను వారు కొనియాడారు.కర్నూలు జిల్లా పెదపాడు గ్రామంలో సుంకులమ్మ మునయ్య దంపతులకు జన్మించిన ఆయన 38 ఏళ్ల అతి చిన్నవయసులో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చరిత్ర సృష్టించారని కేంద్ర మంత్రిగా రెండుసార్లు ఏఐసిసి అధ్యక్షులుగా ఆయన సేవలు చిరస్మరణీయం,ఏసీబీ వ్యవస్థ స్థాపన భూ పంపిణీ పెన్షన్ వంటి విప్లవాత్మక సంస్కరణలు తెచ్చి అందరికీ పదవులు అనుభవించినా ఆయనకు మాత్రం సొంత ఇల్లు కూడా లేని వారన్నారు. నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు ఉపాధ్యక్షులు నల్లమల్ల పుల్లన్న,నాగేంద్ర, భూషణం,పాలమర్రి నాగరాజు,శ్రీనివాసులు పాత్రికేయులు ఉశేనాళం, జంబులయ్య,శ్రీనివాసులు, రహామ్ తుల్లా,కుమార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాతీర్థ్ ప్రారంభంపై చంద్రబాబు అభినందనలు



**అమరావతి,ఫిబ్రవరి14 (చట్టం న్యూస్):** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ప్రధాన మంత్రి కార్యాలయం సేవా తీర్థ్ , సెంట్రల్ సెక్రటేరి యెట్(కర్తవ్య భవన్) భవనాలను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి తన అభినందనలు తెలియజేశారు.

## ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతికి దరఖాస్తులు

### ఎంఈవో లు ఫైజున్నిసా బేగం,మల్లికార్జున నాయక్..





**మిడుతూరు , న్యూస నేడు:** ప్రైవేట్ పాఠశాలలో ఒకటవ తరగతిలో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నంద్యాల జిల్లా మిడుతూరు మండల విద్యాశాఖ అధికారులు ఫైజున్నిసా బేగం,మల్లికార్జున నాయక్ శనివారం అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి గాను ప్రభుత్వం ఉచిత ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేసిందని విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లను ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటవ తరగతి ప్రవేశం కొరకు ఫిబ్రవరి 20 నుండి మార్చి 10వ తేదీ వరకు దరఖాస్తులుఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ వెబ్ సైట్ ద్వారా విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ చేయాలన్నారు.మొదటి విడత మార్చి 25వ తేదీ.. రెండవ విడతలో ఏప్రిల్ 12వ తేదీన లాటరీ ద్వారా విద్యార్థులకు సీట్లను కేటాయిస్తారని ఎంఈఓ లు తెలిపారు.ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు గమనించాలని అన్నార

## సంకల్ బాగ్ హరిహర క్షేత్రశీ లో ఉ.5 గం॥ నుంచి రాత్రి12 వరకు అభిషేకాలు



**కర్నూలు, న్యూస్ నేడు:** ఓం నమో వెంకటేశాయ ఓం నమశ్శివాయ శంభో శంకర హర నగర ప్రజలకు విజ్ఞప్తి మన సంకల్ బాగ్ హరిహర క్షేత్రశీ లోరేపు అనగా 15/2/ 26 ఆదివారం నాడు మహాశివరాత్రి సందర్భంగా ఉదయం 5 గంటల నుంచి స్వామివారికి అభిషేకాలు నిత్యం గా జరుగుతుంటా యి రాత్రి 12 గంటల సమయంలో లింగోద్భావ సమయం అభిషేకాలు అందరికి కూడా జలాభిషేకాలు చేసుకునే దానికి అవకాశం కల్పిస్తాము అనంతరం స్వామివారి కల్యాణం ఉంటుంది శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో అందరూ పాల్గొనవచ్చు ను కళ్యాణాన్ని తనం మర్చటి రోజు అనగా 16/ 2/26 సోమవారం నాడు మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరిగింది అలాగే సాయంత్రం 6 గంటలకు స్వామివారి రథోత్సవం ఉంటుంది ఈ కార్యక్రమాలకు అంతా కూడా హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి కమిటీ సభ్యులు ఈసీ మెంబర్లు శ్రీవారి సేవకులు కార్యవర్గ సభ్యులు భక్తులు గౌరవ సలహాదారులు గౌరవ అధ్యక్షులు అందరూ పాల్గొనవలెను ఇట్లు సంకల్ బాగ్ ఆలయ కమిటీ మరియు కర్నూలు నగర బ్రాహ్మణ సంఘం .

## శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**హోళగుంద న్యూస్ నేడు:** హోళగుంద మండలం పరిధిలో అగ్రహారం శ్రీ ఆంజనేయ స్వామి కోట ఆంజనేయ స్వామి దేవాలయం స్వామివారు శనివారం ప్రత్యేక పూజలు జలాభిషేకం పంచామృతభిషేకం కుంకుమార్చన ఆకు పూజ పెద్ద న ఎత్తున పూలమాలతో అలంకరణాలు భక్తులు పూజలు చేసి మొక్కుబడి తీసుకున్నారు దేవాలయానికి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదం భక్తులకు అందజేశారు.

## 36 లక్షలతో ఆరోగ్య కేంద్రం మంజూరు

### ఆరోగ్య కేంద్రానికి భూమి పూజ చేసిన తెదేపా నాయకులుఎన్నికల కవరేజ్



**మిడుతూరు, న్యూస్ నేడు:** నంద్యాల జిల్లా మిడుతూరు మండల పరిధిలోని పీరు సాహెబ్ పేట గ్రామంలో నూతనంగా మంజూరైన గ్రామ ఆరోగ్య కేంద్రానికి గ్రామ టిడిపి నాయకులు భూమి పూజ చేశారు.36 లక్షల కేంద్రం నిధులతో మంజూరైన ఆరోగ్య కేంద్రానికి శనివారం ఉదయం గ్రామ తెదేపా నాయకులు ఆర్ సోమ సుందర్ రెడ్డి,ఈ రామేశ్వర్ రెడ్డి,డి జయరాముడు ప్రత్యేకంగా పూజలు నిర్వహించి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆరోగ్య కేంద్రం మరియు స్మశాన వాటికకు వెళ్లే సిమెంట్ రహదారి నిర్మాణానికి గాను సహకరించిన పార్లమెంట్ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి మరియు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ప్రత్యేక చొరవతో గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు మరింత దగ్గరగా అందుబాటులోకి రానున్నాయని గ్రామ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో మీనిగ మహేశ్వర రెడ్డి,కుంచె పుల్లారెడ్డి,మహేశ్వర రెడ్డి, పాపిరెడ్డి రాజేశ్వర రెడ్డి,దేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి,ప్రభాకర రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి,విష్ణువర్ధన రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 16న ఎపికి వస్తున్న బిల్‌గేట్స్

**మొదటి పేజి తరువాయి..**

డయాబెటిస్, , గుండె సంబంధిత వంటివి) చేస్తారు.

### ఎఐఆధారిత స్క్రీనింగ్, పర్సనలైజ్డ్ మెడిసిన్ కార్యక్రమాన్ని బిల్ / మెలిండా గేట్స్ ఫౌండేషన్, టాటా

కన్సల్టెన్సీ సర్వీసెస్ సహకారంతో అమలు చేస్తున్నారు. ఇది ఆయుష్మాన్ భారత్, హెల్త్ సర్వీసెస్‌తో ఇంటిగ్రేట్ అవుతుంది. అమరావతి రాజధాని ప్రాంతంగా ఉండటంతో.. సంజీవని పథకం ఇక్కడ ప్రధానంగా అమలు చేయాలని చూస్తున్నారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో డిజిటల్ హెల్త్ రికార్డులు, పర్సనలైజ్డ్ మెడిసిన్ వంటి అంశాలు అమరావతిలో ఫోకస్ చేస్తున్నారు. బిల్ గేట్స్ తన పర్యటనలో (ఫిబ్రవరి 16) అమరావతికి వచ్చి ఈ పథకంపై చర్చలు జరుపుతారు. ఇది అమరావతిని హెల్త్‌కేర్ / టెక్నాలజీ హబ్‌గా మార్చే భాగంగా చూస్తున్నారు. మొదటి పైలట్ ప్రోగ్రాం కుప్పం నియోజకవర్గంలో విజయవంతంగా ప్రారంభమైంది. తర్వాత 2026 జనవరి నుంచి చిత్తూరు జిల్లా మొత్తం అమల్లోకి తెచ్చారు. 2026లో రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా అమలు చేస్తారు. జూలై 2026 నాటికి లక్షల మంది స్క్రీనింగ్ పూర్తి చేసి, ఆరోగ్య భద్రతను బలోపేతం చేయాలనేది ఈ పథకం లక్ష్యం. ఈ పథకం రాష్ట్ర ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తెచ్చే 'గేమ్ ఛేంజర్'గా చెబుతున్నారు.



ఆదివారం,
ఫిబ్రవరి 15 2026
న్యూస్ నేడు
newsnedu.com

## సెలవుల్లో పన్ను వసూళ్లు యథాతథం

**నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్.చిన్న రాముడు**



**కర్నూలు, న్యూస్ నేడు:** శనివారం సెలవు రోజుల్లో కూడా పన్ను వసూళ్లను యథావిధిగా కొనసాగుతున్నాయని మేనేజర్ ఎన్.చిన్న రాముడు పేర్కొన్నారు. నగరంలోని వెంకటరమణ కాలనీలో తాత్కాలిక నగరపాలక కార్యాలయంలో పన్ను వసూళ్ల కేంద్రాన్ని ఆయన పరిశీలించి, అక్కడి ఏర్పాట్లు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. పన్ను చెల్లింపుదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పన్ను చెల్లింపులు నగరాభివృద్ధికి కీలకమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ బకాయిలను చెల్లించాలని కోరారు. సెలవు దినాల్లో కూడా కేంద్రం పనిచేయడం ద్వారా ప్రజలకు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు.

## సేవా కార్యక్రమాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది



**కర్నూలు, న్యూస్ నేడు:** పేద మరియు అనాధ పిల్లల సంక్షేమానికి అందరూ ముందుకు రావాలని సేవ చేయడమే నిజమైన మానవత్వం అని నేడు అన్నపూర్ణ బాలురవాసంతిగృహము నందు నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో వక్తలు పిలుపునిచ్చారు.విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ గౌరవాధ్యక్షులు రిటైర్డ్ యం. ఆర్. ఓ మురారి శంకరప్ప మాట్లాడుతూ పిల్లల పట్ల ఆప్యాయతతో పాటు అవసరమైన సహాయం అందించడం మనందరి బాధ్యత అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లీగల్ సర్వీస్ యూనిట్ మెంబర్ ,జిల్లా చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ ఇన్స్పెక్షన్ కమిటీ మెంబర్ లయన్స్ జిల్లా అడిషనల్ క్యాబినెట్ సెక్రటరీ, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి సేవా కార్యక్రమాలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందింపచేస్తాయని, చిన్నారుల భవిష్యత్తుకై మనమందరం సహాయ సహకారాలు అందించాలన్నారు .ఈ సేవా కార్యక్రమంలో వసతి గృహ కార్యనిర్వాహక అధ్యక్షులు చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలనుండి వచ్చే పేద బాలురకు అన్నిరకాల సౌకర్యాలను కల్పిస్తూ వారివిద్యభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ డీస్పీ పాపారావు,చూడమణి, రవళి, వసతిగృహ ఇంచార్జి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సంస్కృతికి దూరం కావడమంటే దేశంపట్ల భక్తిలేక పోవడమే

- డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తితిదే.
- ఘణంగా ముగిసిన తి. తి. దే.ధార్మిక కార్యక్రమాలు



**కర్నూలు, న్యూస్ నేడు:** ఈ దేశానికి ఘణకీర్తికి కారణం భారతీయ సంస్కృతేనని, అటువంటి శ్రేష్ఠమైన భారతీయ సంస్కృతికి దూరం కావడమంటే దేశంపట్ల భక్తి లేకపోవడమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా పగిడ్యాల మండలం, యం. ఘణపురం గ్రామంలో వెలసిన శివాలయం నందు జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా ముక్కోటి దేవతా స్వరూపమైన గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని గురించి వివరించారు. శివాలయం అర్చకులు జె.శివరామకృష్ణయ్య మరియు శ్రీరామాలయం అర్చకులు జె. యం. మల్లిఖార్జున స్వామి భక్తాదులందరితో గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలను వేదక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, సర్పంచ్ పి.ప్రతాప్ రెడ్డి, బి.ప్రభాకర్ రెడ్డి, బి. విజయభాస్కర్ రెడ్డి, కె.ఎల్లయ్య, జి.చంద్రన్న, కె.వెంకటేశ్వర్లు, జి శివన్న, కె.నాగ మల్లయ్య, బి రాంభూపాల్ రెడ్డి, కె.మల్లయ్య కె చిన్న వెంకటేశ్వర్లు, జి వెంకటస్వామి, సి.వి రాంరెడ్డి, కే శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తాదులందరికీ ఆలయ కమిటీ తీర్ధ ప్రసాదాలు అందించారు.

# ఏర్పాట్లను పరిశీలించిన దేవదాయ కమిషనర్?



**శ్రీశైలం, న్యూస్ నేడు:** మహాశివరాత్రి ఏర్పాట్లను ఈ రోజు (14.02.2026) దేవదాయ కమిషనరు శ్రీ కె. రామచంద్రమోహన్ పరిశీలించారు. ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు మొదలైనవాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ పరిశీలనలో చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీ ఎస్.ఎస్. అజాద్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనరువారు మాట్లాడుతూ క్యూలైన్లలో ఎటువంటి తొక్కిసలాట లేకుండా ఉండేందుకుగాను పోలీస్‌శాఖ సమన్వయంతో తగు ఏర్పాట్లు ఉండాలన్నారు. అలాగే తగినస్థాయిలో సెక్యూరిటీ సిబ్బందిని మరియు శివసేవకులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. క్యూకాంప్లెక్స్‌లో నూ నిరంతరం అల్పాహారం, మంచినీరు, బిస్కెట్లు మొదలైనవాటిని అందజేస్తుండాలన్నారు. క్యూలైన్లలో కూడా నిరంతరం మంచినీటిని అందజేస్తుండాలన్నారు. క్యూలైనులో ఏర్పాటు చేయబడిన వాటర్ పాయింట్లకు నిరంతరం నీటిసరఫరా ఉండాలన్నారు.క్యూలైన్లలో అవాంఛనీయ సంఘటనలు నిరోధించేందుకు మరియు అత్యవసర సమయాలలో వినియోగించు కునేందుకు క్యూలైన్లలో ఏర్పాటు చేయబడిన అత్యవసర గేట్లు ( ఎమర్జెన్సీ ఎగ్జిట్ గేట్లు) సజావుగా పనిచేసేవిధంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా క్యూకాంప్లెక్స్‌లోని శౌచాలయాల శుభ్రతపట్ల ప్రత్యేకశ్రద్ధ కనబర్చాలన్నారు. అన్నీ శౌచాలయాలలో కూడా ఎటువంటి అంతరాయం లేకుండా నిరంతరం నీటిసరఫరా ఏర్పాటు ఉండాలన్నారు. శివదీక్షా భక్తులకు ప్రత్యేక క్యూలైన్లలో కూడా మంచినీరు ఉండాలన్నారు. ఇంకా కమిషనరు వారు మాట్లాడుతూ భక్తులు అధికసమయం క్యూలైన్లలో వేచివుండకుండా త్వరితంగా ప్రసాదాలను అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా భక్తులు ఇబ్బందులు పడకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్నప్రసాదవితరణ జరుగుతుండాలన్నారు. ఆయావంటకాలన్నీ రుచికరంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అన్నప్రసాదాలను స్వీకరించేందుకు వచ్చిన భక్తులు అధికసమయం వేచివుండకుండా వుండేందుకు తగు చర్యలు చేపట్టాలని కూడా ఆదేశించారు. ఇందుకుగాను అన్నదానమందిరంలోని ఆయా భోజనశాలలో తగు ముందస్తు ఏర్పాట్లు ఉండాలన్నారు. అన్నప్రసాద వితరణ సమయములో సంబంధిత అధికారులు ప్రతి హాలులో కూడా అన్నప్రసాద వితరణ సజావుగా జరిగేటట్లు పర్యవేక్షిస్తుండాలన్నారు. శౌచాలయాలు కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తుండాలన్నారు. ముఖ్యంగా సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. భక్తులు అడిగిన సమాచారాన్ని శివసేవకులు, సిబ్బంది ఓపికగా అందిస్తుండాలన్నారు. ఆలయ సమాచార వ్యవస్థద్వారా నిరంతరం భక్తులకు సమాచారాన్ని తెలియజేస్తుండాలన్నారు.

------

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమం భవిష్యతే లక్ష్యం ఈ కూటమి 2026-2027 బడ్జెట్

- గుడిసె అది కృష్ణమ్మ వెల్లడి
- అన్ని వర్గాల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈరోజు కూటమి ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగింది



**కర్నూలు, న్యూస్ నేడు:** ఇంతటి మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినందుకు ఆర్థిక మినిస్టర్ పయ్యావుల కేశవ్ కి ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబు నాయుడు గారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కికర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు గుడిసె ఆది కృష్ణమ్మ దన్యవాదములు తెలియజేశారు. ఈ రోజు బడ్జెట పై స్పం దిస్తూ విజన్ ఉన్న నాయకుడు మా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర భవిష్యత్తును స్పష్టమైన దశ దిశ చూపే విధంగా ఈ బడ్జెట్ తయారు చేయడం జరిగింది.ప్రజల ఆశలు ఆకాంక్షలకు అనుగుణంగా ఈ బడ్జెట్ ఉందనీ కోట్లాది ఆంధ్రప్రదేశ్ జిల్లా జీవితాలలో మార్పు మరియు 2047 విజన్ డాక్యుమెంట్ కు పునాది అని వివరించారు. బడ్జెట్ ద్వారా రాష్ట్రం వికాసం మరియు సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే ధోరణిని స్పష్టంగా అంగీకరించింది. కర్నూలు జిల్లా ప్రత్యేకంగా ఈ ప్రాజెక్ట్ వల్ల పెద్ద లాభం పొందబోతోంది. రైతు ఆదాయం పెరుగుతుంది. యువతకు ఉద్యోగాలు వస్తాయి. మహిళలకు పరిశ్రమల్లో భాగస్వామ్యం పెరుగుతుంది. యలసీమను వెనుకబడ్డ ప్రాంతంగా చూసే రోజులు పోయాయి.ఇది అభివృద్ధి యుగం. ఇది రైతు గౌరవం. ఇది రాయలసీమ ఆత్మగౌరవానికి నిదర్శనం. ప్రభుత్వం తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి కర్నూలు జిల్లా ప్రజల తరపున సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమపాళ్లలో సమన్వయం చేసిన ఈ బడ్జెట్ రాష్ట్రానికి దిశానిర్దేశం చేసే విధంగా ఉందని పేర్కొన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర బడ్జెట్లతో కలిసి వికసిత్ భారత్ స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు ఈ బడ్జెట్ కీలకంగా మారుతుందని తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, పోర్టులు, ఎయిర్పోర్టుల అభివృద్ధికి రూ.13 వేల కోట్ల కేటాయింపు రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు. అనుకున్న దానికంటే రెట్టింపు వేగంతో అభివృద్ధి సాధించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లాకు ప్రధాన కేటాయింపులు: ఓర్వకల్లులో

## డ్రోన్స్..సీసీ కెమెరాల నీడలో కాల్వబుగ్గ

**బ్రహ్మోత్సవాలకు 200 మంది పోలీస్ సిబ్బంది..**



**ఓర్వకల్లు, న్యూస్ నేడు** :17వ తేదీనకాల్వబుగ్గ శ్రీ బుగ్గరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 200 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారని వీరిలో నలుగురు సీఐలు,ఎస్సైలు ఎనిమిది మంది మరియు సిబ్బంది వస్తున్నారనిఓర్వకల్లు ఎస్సై యు.సునీల్ కుమార్ అన్నారు.కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండల పరిధిలోని కాల్వబుగ్గ శ్రీ బుగ్గ రామేశ్వర దేవాలయం డ్రోన్స్ మరియు సీసీ కెమెరాల నీడలో బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా శనివారం పాత్రికేయులతో ఎస్సై మాట్లాడుతూఈ బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం వంటివి ఇక్కడ జరిగే ప్రతి వాటిని కూడా రికార్డు చేస్తున్నాం. అంతే కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పలుపడితే కఠిన శిక్షలు పడేలా విధిస్తామని ఎస్ఐ అన్నారు. భక్తులకు తగిన రీతిలో ఏర్పాట్లు చేశామని గతంలో సాంస్కృతిక స్టేజి దగ్గర సమస్యలు తలెత్తాయని వాటి ని దృష్టిలో పెట్టుకొని గతం కంటే ఎక్కువగా పోలీస్ సిబ్బందిని ఎస్పీ నియమించారని అంతేకాకుండా భక్తులు వచ్చి పూజలు నిర్వహించుకోవాలని ఈ ప్రాంతంలో తోపులాట లేకుండా మహిళలకు పురుషులకు రానూ పోయే విధంగా ప్రత్యేకంగా బ్యారీకేడ్లు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ సునీల్ కుమార్ తెలిపారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన కర్నూలు ఎస్పీ.



ఫిబ్రవరి 14, ఫిబ్రవరి 15 తేదిలలో అనంతపురం జిల్లా, గుత్తి మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్ లో వెలసిన బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ 287 వ జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఢిల్లీలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు గా కొనసాగుతున్న శ్రీ జాటోతు హుస్సేన్ నాయక్ గారు అనంతపురం కు వెళుతూ ఈ రోజు కర్నూలు ప్రభుత్వ అతిథి గృహం కు చేరుకున్నారు. ఈ సంధర్బంగా శనివారం ఉదయం కర్నూలు ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు ఆయనకు పూల మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లాలో ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు వేగవంతం, బాధితులకు చట్టపరమైన సహాయం, అవగాహన కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీ గారితో పాటు కర్నూలు డిఎస్పీ శ్రీ జె. బాబు ప్రసాద్, కర్నూలు పట్టణ సిఐలు నాగరాజారావు, శేషయ్య పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలకు ఆహ్వాన పత్రిక అందజేత



**హోళగుంద న్యూస్ నేడు** : టిడిపి యువనాయకుడు రాజేంద్ర గౌడ్ కి హెబ్బటం గ్రామ వాల్మీకి నాయకులు ఆహ్వాన పత్రికా ఇవడం జరిగింది. శ్రీశ్రీ సవారమ్మదేవి, లక్ష్మమ్మదేవి మహాద్వార శిఖర 11 కళశాల ప్రతిష్ఠ,శ్రీశ్రీ సుంకులమ్మదేవి పాదాల ప్రతిష్ఠ మరియు శ్రీ వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలుతేదీ: 19-02-2026 గురువారము నుండి 20-02-2026 శుక్రవారము వరకువేద మంత్రోచ్చారణల నడుమ భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడనున్నవి.ఈ సందర్భంగా ఈరోజు తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఈబీజీ గోవింద్ గౌడ్ నివాసంలో,ఆయన తనయుడు, టిడిపి యువనాయకుడు రాజేంద్ర గౌడ్ కిహెబ్బటం గ్రామ వాల్మీకి పెద్దలు, నాయకులు మరియు గ్రామస్తులు కలిసి ఆహ్వానం పత్రిక ఇవడం జరిగింది .ఈ దైవ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, ప్రాంతీయ భక్తులందరూ కుటుంబ సమేతంగా విచ్చేసి దేవతల దివ్య ఆశీస్సులు పొందవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు, హెబ్బటం వాల్మీకి పెద్దలు, నాయకులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## ముంబైలో కూలిని మెట్రో పిల్లర్

**నలుగురు వ్యక్తులకు గాయాలు**

ముంబై,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ): ముంబైలోని ఓ ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న మెట్రో పిల్లర్‌లోని కొంత భాగం శనివారం కుప్పకూలింది. ఈ ప్రమాదంలో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. క్షతగ్రాతులను వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటన ములుంద్ వెస్ట్ మెట్రో స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. నిర్మాణంలోని పిల్లర్‌లో కొంత భాగం అకస్మాత్తుగా కూలిపోవడంతో.. ఆ సమయంలో అటుగా వెళ్తున్న వారు శిథిలాల కింద చిక్కుకున్నారు. వెంటనే అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పిల్లర్ శిథిలాలు కూలిపోవడంతో అక్కడ పార్క్ చేసిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. శిథిలాలను తొలగించే పనులు కొనసాగుతున్నాయి. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు. రక్షణ చర్యలు కొనసాగుతుండగా, మరికొందరు శిథిలాల కింద చిక్కుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

----------

ఆదివారం,
ఫిబ్రవరి 15 2026
న్యూస్ నేడు
newsnedu.com
https://newsnedu.com/



# గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనం కు మార్గం సుగమం

- మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్
- రెండు రోజులు అటవీ మార్గంలో రాకపోకలకు అనుమతి
- డిప్యూటీ సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి ఫరూక్





**అమరావతి ఫిబ్రవరి 14 :** నంద్యాల- మార్కాపురం జిల్లా సరిహద్దులో ఉన్న నాగార్జునసాగర్- శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగుమం అయింది. రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న గుండ్లబ్రహ్మేశ్వర క్షేత్రానికి దశాబ్దాల కాలం నుంచి ఎంతో పురాతనమైన ప్రాశస్యత నేపథ్యం ఉంది. అశ్వత్థామ మహర్షి చేత ప్రతిష్టించబడిన స్వయంభూ శివలింగ క్షేత్రంగా గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రానికి ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత, పురాతన నేపథ్యం ఉంది. ఏడాదిలో కేవలం శివరాత్రి పర్వదినాల్లో, రెండు రోజులు మాత్రమే భక్తుల సందర్శనార్థం మాత్రమే భక్తుల రాకపోకలకు అటవీ శాఖ షరతులతో కూడిన రాకపోకలకు అనుమతి ఇవ్వడం జరుగుతున్నది. ఈ ఏడాది పులుల లెక్కింపు కారణంగా అటవీశాఖ రాకపోకలకు అనుమతులు ఇవ్వలేదు.

### గుండ్ల బ్రహ్మేశ్వరంకు నాలుగు మార్గాలు

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వరం క్షేత్రానికి చేరుకునే మార్గాలు ఇవే.

1.నంద్యాల జిల్లా బండి ఆత్మకూరు మండలం నారాయణపురం గ్రామం అక్కడి నుంచి ట్రాక్టర్ల సాయంతో కొండ మొక్క అనే ప్రదేశం వరకు స్థానికులు చేరవేస్తారు.అక్కడి నుంచి పది కిలోమీటర్లు నడిస్తే క్షేత్రం చేరుకోవచ్చు.

2. బండి ఆత్మకూరు మండలం నారాయణపురం నుంచి మొత్తం 22 కిలోమీటర్లు ఉంటుంది.

3.నంద్యాల- గిద్దలూరు మార్గంలో దిగువమెట్ట నుంచి జీపులు, ట్రాక్టర్లు కాలినడకన 20 కిలోమీటర్లు ప్రయాణిస్తే గుండ్ల పరమేశ్వరం చేరవచ్చు.

4.మార్కాపురం జిల్లా గిద్దలూరు తాలూకా అర్ధవీడు మండలం పాపినేని పల్లె గ్రామం నుంచి వాహనాల్లో కాలినడకన సుమారు 25 కిలోమీటర్ల ప్రయాణించి గుండ్ల బ్రహ్మేశ్వరం చేరవచ్చు.

### పులుల లెక్కింపు ప్రక్రియతో నెలకొన్న సందిగ్ధత :

నాగార్జునసాగర్- శ్రీశైలం పులుల అభయారణ్యం (ఎన్. ఎస్. ఆర్. టి) లో గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయానికి మహా శివరాత్రి మినహా మిగతా రోజుల్లో మనుషులు, వాహనాల రాకపోకలకు అనుమతించరు. పులులతో పాటు ఇతర అరుదైన జంతు, పశు పక్షాదుల సంరక్షణకు ఆటంకం ఏర్పడకుండా అటవీశాఖ కట్టుదిట్టమైన చర్యలు అమలు చేయడం జరుగుతున్నది. ఈ కారణంగానే ప్రతి సంవత్సరం కేవలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రెండు రోజులపాటు భక్తుల రాకపోకలకు షరతులతో కూడిన అనుమతి ఇవ్వడం జరుగుతోంది. అయితే ఈ ఏడాది పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా అనుమతి ఇవ్వడంపై సందిగ్ధత ఏర్పడింది. కారణంగా గుండ్ల బ్రహ్మేశ్వరం కు భక్తులకు

### మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

మహాశివరాత్రి సందర్భంగా నంద్యాల- మార్కాపురం జిల్లా సరిహద్దు నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వు అటవీ ప్రాంతంలో ఉన్న గుండ్ల బ్రహ్మేశ్వరం (జి బి యం) ఆలయ సందర్శనకు రెండు రోజులు అనుమతి లభించింది.పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా భక్తుల సందర్శనకు మొదట అటవీశాఖ అనుమతులు ఇవ్వలేదు. ఈ విషయంపై శివరాత్రికి క్రమం తప్పకుండా గుండ్ల బ్రహ్మేశ్వరానికి వెళ్లే భక్తులు పలువురు అమరావతికి వచ్చి రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ దృష్టికి సమస్యను తెలిపారు.భక్తుల మనోభావాలకు అనుగుణంగా గుండ్ల బ్రహ్మహేశ్వర క్షేత్రానికి వెళ్లేందుకు రెండు రోజులపాటు అనుమతి ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాతపూర్వక విజ్ఞప్తిని మంత్రి ఫరూక్ అందజేశారు. మంత్రి ఫరూక్ విజ్ఞప్తిపై చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సూచించడంతో ఈ ఏడాది నెలకొన్న సందిగ్ధత వీడింది.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని 14,15 వ తేదీల్లో జిబి యం కు వెళ్లేందుకు భక్తులకు అనుమతి ఇస్తూ అటవీశాఖ చీఫ్ కన్జర్వేటర్ డాక్టర్. పి.వి.చలపతిరావు ఉత్తర్వులు జారీ చేశారు. స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. అటవీశాఖ నిబంధనలకు అనుగుణంగా భక్తులు గుండ్ల బ్రహ్మేశ్వరం ఆలయాన్ని సందర్శించాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి క్షేత్రం కు మహాశివరాత్రికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా మార్గం సుగుమం చేయించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి-త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అభివృద్ధి కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

## పుల్వామా అమర వీరులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి




**న్యూస్ నేడు, పత్తికొండ:** 2019 ఫిబ్రవరి 14న పుల్వామా వద్ద ఉగ్రవాద పిరికిపందలు జరిపిన దాడిలో దేశం కోసం ప్రాణాలు అర్పించిన సీఆర్పీఎఫ్ అమర వీరులకు స్థానిక నా ములుగు స్తంభాల కూడలి వద్ద శనివారం సీఐ పులి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రవృత్తులతో ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా అమర వీరుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించి, క్రోవత్తులు వెలిగించి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో పత్తికొండ సీఐ పులి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ, పుల్వామా అమరుల త్యాగం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని, దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన వీర జవాన్లను ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరచిపోరని తెలిపారు. ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు దేశ ప్రజలు ఐక్యంగా నిలవాలని, యువతలో దేశభక్తి భావన పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు.అలాగే బిజెపి నాయకులు గోవర్ధన్ నాయుడు, కరణం నరేష్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల త్యాగం వృథా కాదని, వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ దేశ సేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు. యువత దేశభక్తి మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మయ్య రామలింగన్న రాంపల్లి రంగయ్య మాలేఖరి వీరేష్ నరసింహులు రమణ రాజా జై చంద్ర సీసీ రంగన్న అడ్వకేట్ భాస్కర్ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి శివరాత్రి ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



**శ్రీశైలం / నంద్యాల, న్యూస్ నేడు:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. శనివారం శ్రీశైల దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల ద్వారా ఆలయ ప్రాంగణం, క్యూలైన్లు, పాతాళగంగ స్నాన ఘట్టాలు, వసతి గృహాలు, ప్రధాన రహదారులు తదితర ప్రాంతాల్లో పరిస్థితులను జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూలైన్ల నిర్వహణను క్రమబద్ధంగా చేపట్టాలని, ప్రతి స్లాట్‌లో దర్శనాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని సూచించారు. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదం, వైద్య సేవలు, శానిటేషన్, లైటింగ్ వంటి మౌలిక వసతులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా అధికారులను అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ఫైర్ సిబ్బంది, వైద్య బృందాలు, పోలీసు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు శాఖ అధికారులకు సూచిస్తూ, భక్తుల వాహనాల పార్కింగ్‌కు తగిన స్థలాలు ఏర్పాటు చేసి, రవాణా అంతరాయం లేకుండా చూడాలని తెలిపారు.మహాశివరాత్రి పర్వదినం రోజున లక్షలాది మంది భక్తులు శ్రీశైలానికి తరలివస్తారని అంచనా ఉన్నందున, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## మహానందికి పోటెత్తిన భక్తులు

**మహానంది,ఫిబ్రవరి14 :** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మహానందిలోని పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం గంగా కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పండితుల వేదమంత్రాల నడుమ మహానంది క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## శ్రీశైలంలో వైభవంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

### పుష్పపల్లకిపై దర్శనమిచ్చిన మల్లికార్జునుడు

**శ్రీశైలం,ఫిబ్రవరి14 :** శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల వైభవంగా జరుగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి అమ్మవారు పుష్పపల్లకిలో భక్తులకు దర్శనమిచ్చారు. పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవారికి అర్చకులు వేదపండితులు ఆలయ చైర్మన్, సభ్యులు,ఈవో శ్రీనివాసరావు ప్రత్యేకపూజలు నిర్వహించి హారతులిచ్చారు. విద్యుత్ దీపకాంతుల నడుమ శ్రీశైలం పురవీధులలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవానికి తరలుతుండగా... ఉత్సవం ముందు కోలాటాలు డమరక నాధాలతో పలు రకాల విన్యాసాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఆలయం ఎదుట పలు రకాల పుష్పాలతో దేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా తయారుచేసిన పుష్పపల్లకిలో శ్రీస్వామి అమ్మవార్లు గ్రామోత్సవంలో భక్తులను కనువిందు చేశారు గంగాధర మండపం దగ్గర పుష్పపల్లకిలో ఉన్న శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక హారతులిచ్చి అనంతరం అంకాలమ్మ గుడి,నంది మండపం బయలు వీరభద్రస్వామి ఆలయం వరకు శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం కన్నులపండువగా సాగింది. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు పుష్పపల్లకిపై ఉన్న శ్రీస్వామి అమ్మవార్లను భక్తులు దర్శించుకుని కర్పూర నీరాజనాలర్పించారు శ్రీశైల క్షేత్రమంత శివనామస్మరణతో మారుమ్రోగింది....



## తెలంగాణాలో పనిచేస్తున్న హోంగార్డ్స్ ఆంధ్రప్రదేశ్‌కి బదిలీ చెయ్యాలని హోమ్ గార్డ్స్ నాయకులు నారాయణ రెడ్డి మరియు కొంతమంది మిత్రులు

### దీజ్ పార్టీ ప్రెసిడెంట్

శ్రీ రామ చందర్ యాదవ్ సార్ ని కలవడం జరిగింది. మన పరిస్థితి ని వివరించడం జరిగింది.సార్ సానుకూలంగా స్పందించి, తెలంగాణా లొ పని చేస్తున్న ఆంధ్రప్రదేశ్ స్థానికత కలిగిన హోంగార్డ్లు తమను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చేయవలసిందిగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలను వేడుకొంటున్నారు. తమ పిల్లల భవిష్యత్తు ప్రస్నార్ధకంగా మారుతుందని ఆవేదనకు గురి అవ్వుతున్నారు.వృద్ధప్యం లొ ఉన్న తల్లిదండ్రుల పోషణ, వాళ్లకు చిన్న జ్వరం వచ్చిన ఆసుపత్రి కి తీసుకెళ్ళేవాళ్లు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి పిల్లలు ఆంధ్రప్రదేశ్ స్థానికత కోల్పోయే ప్రమాదం ఉన్నది. తెలంగాణా లొ సమయానికి జీతాలు రాకపోవడం తో, ఇంటి అద్దె, నిత్యావసర సరుకులు, స్కూల్ ఫీజులు, రవాణా ఖర్చులు, బ్యాంక్ జువీ× లు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దయచేసి వారి ఆవేదన ను అర్థం చేసుకొని తెలంగాణా లొ పనిచేస్తున్నాూ హోంగార్డు లను ఆంధ్రప్రదేశ్ కు బదిలీ చెయ్యాలని ప్రభుత్వానికి విన్నవించారు.



ఆదివారం,
ఫిబ్రవరి 15 2026
newsnedu.com
న్యూస్ నేడు

# ఎక్కువ మంది విద్యార్థులకు అసెంబ్లీ చూసే ఛాన్స్

### వారిలో అవగాహన కోసమే కార్యక్రమం: స్పీకర్

అమరావతి,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ): విద్యార్థులకు అసెంబ్లీని చూసే అవకాశం కల్పిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వెల్లడించారు. శనివారం అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో మీడియాతో స్పీకర్ మాటామంతి నిర్వహించారు. ఇప్పటివరకు 700 మందికి పైగా విద్యార్థులు అసెంబ్లీని వీక్షించారని సభాపతి తెలిపారు. మరో రెండు రోజుల్లోనే 200లకు పైగా పాఠశాలల నుంచి దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వీలైనంత ఎక్కువ మంది విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీని చూసిన కొంతమంది విద్యార్థులు.. తాము భవిష్యత్తులో ఎమ్మెల్యేలు అవుతామనే ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారని స్పీకర్ ఆనందం వ్యక్తం చేశారు. డాక్టర్లు, ఇంజినీర్లు కావడమే కాకుండా నేటితరం విద్యార్థులు రాజకీయాలపై ఆలోచించాల్సిన అవసరముందని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులకు అసెంబ్లీ చూసే అవకాశం కల్పించడం వెనుక ఉద్దేశం నెరవేరుతున్నందుకు తృప్తిగా ఉందన్నారు. పాఠశాలల్లో మాక్ అసెంబ్లీల నిర్వహణ పెరగడం శుభపరిణామమని స్పీకర్ కొనియాడారు.
గత రాత్రి మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన సమావేశం ఆత్మీయ వాతావరణంలో సాగిందని చెప్పారు. అందరూ ఒక కుటుంబ సభ్యుల్లా సరదాగా గడిపామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాటించే డైట్ పాటిస్తే ఎవరైనా బరువు తగ్గిపోతారని తెలిపారు. మంత్రి లోకేశ్ ఇప్పటికే బాగా తగ్గారని, ఇంకా ఎక్కువ తగ్గొద్దని సూచించానని స్పీకర్ వ్యాఖ్యానించారు. మంత్రి అచ్చెన్నాయుడు కూడా ఎక్కువగా బరువు తగ్గారని, అది మంచిది కాదని హెచ్చరించానని ఆయన చెప్పారు.



# జాతీయ రహదారిపై విమాన ల్యాండింగ్ సౌకర్యం

### అసోంలో ల్యాండ్ అయిన ప్రధాని మోడీ విమానం

గౌహతి,ఫిబ్రవరి14 : భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. అస్సాం పర్యటన నిమిత్తం అక్కడకు చేరుకున్నారు. దిబ్రూగఢ్ - మోరాన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర ల్యాండింగ్ ఫెసిలిటీ రోడ్డుపై మోదీ ప్రయాణించిన ప్రత్యేక విమానం దిగింది. దీంతో అస్సాంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైనట్టయింది. ఆ తర్వాత.. మోదీ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ఏర్పాటుచేసిన యుద్ధ, రవాణా, ఎయిర్‌క్రాఫ్ట్‌ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. ఈ ఈఎల్ఎఫ్ గురించి ఎక్స్ వేదికగా ప్రత్యేక పోస్ట్ చేశారు. క్లిష్ట సమయంలో సహాయ కార్యకలాపాలకు, అత్యవసర ప్రతిస్పందనకు ఈ ఫెసిలిటీ కీలకం కానుందని పేర్కొన్నారు మోదీ. ఈశాన్య భారతదేశంలో ఏర్పాటుచేసిన ఈ ఎమ్జ్ఙ÷న్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఇఒఈ).. చైనా సరిహద్దుకు 300 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇటీవల నిర్మించిన 4.2 కిలోమీటర్ల ఈ హైవేపై రఫేల్, సుఖోయ్ వంటి యుద్ధ విమానాలను ల్యాండ్ చేయవచ్చు. అంతేకాకుండా.. అత్యవసర పరిస్థితుల్లో సైనిక, పౌర విమానాలను దింపేందుకూ ఇది ఉపయుక్తం కానుంది. దిబ్రూగఢ్ ఎయిర్‌పోర్ట్, చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్లలో కార్యకలాపాలు నిర్వహించలేని సందర్భాల్లో దీనిని ప్రత్యామ్నాయంగా ఉపయోగించుకోవచ్చు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో ఏమైనా ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు.. భారత వాయుసేన వేగంగా స్పందించేందుకూ మార్గం సుగమం కానుంది. టేకాఫ్, ల్యాండింగ్ రెండింటికీ అనుకూలంగా ఈ ఫెసిలిటీని డిజైన్ చేశారు. పశ్చిమ, ఉత్తర, మధ్య భారతంలో ఇప్పటికే ఈ ఈఎల్ఎఫ్‌లు ఉన్నాయి.





# తొలిదశ పార్లమెంట్ సమావేశాలు ముగింపు

పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యధాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా.. ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రభుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపోతుంది. నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలకపక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాధానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో
సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

### రంగస్థలం నిరర్వహించారంటూ కేంద్రమంత్రి విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి14** : లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్దాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

### ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది

**ద్రాక్షారామం,ఫిబ్రవరి14** :శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని
భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ



తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.
అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి. మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

# తెలంగాణలో మారుతున్న సమీకరణాలు

- హంగ్ మున్సిపాలిటీలపై కాంగ్రెస్ నజర్
- కనీసం 20 కైవసం చేసుకునేలా కసరత్తు
- మంత్రులు, పార్టీ నేతలతో సిఎం రేవంత్ సమీక్ష
- ఆయారామ్ గయారామ్ ల హడావిడి
- సిఎం రేవంత్‌తో భేటీ అయిన వడ్డేపట్టి కౌన్సిలర్లు

హైదరాబాద్,ఫిబ్రవరి14 : మున్సిపల్ ఎన్నికల ఫలితాల తరవాత సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మరోవైపు ఛైర్మన్లు, వైఎస్ ఛైర్మన్ల ఎంన్నికపై అనుసరించాల్సిన వ్యూహంపై సిఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ప్రధానంగా రాష్ట్రంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్ర అభ్యర్థులే కీలకంగా మారనున్నారు. మ్యాజిక్ ఫిగర్ దాటని మున్సిపాలిటీలను హస్తగతం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ కసరత్తు ముమ్మరం చేసింది. ఈ క్రమంలోనే జూబ్లీహిల్స్‌లోని సిఎం క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపాలిటీ, కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు.. తదుపరి కార్యాచరణపై చర్చించారని సమాచారం. ప్రధానంగా 38 హంగ్ మున్సిపాలిటీలపై చర్చ జరగనుంది. వీటిలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ దక్కించుకునేలా మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేసినట్లుగా ప్రచారం సాగుతోంది. 20కిపైగా హంగ్ మున్సిపాలిటీలు 'హస్త'గతం అవుతాయని ఆ పార్టీ నాయకత్వం అంచనా వేస్తోంది. ఈ సమావేశానికి పలువురు సీనియర్ నేతలూ హాజరయ్యారు. ఇకపోతే తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం ఎన్నికల్లో గెలిచిన పలువురు స్వతంత్ర అభ్యర్థులు తమకు నచ్చిన పార్టీల్లో చేరుతున్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ 2వ వార్డు కౌన్సిలర్ లావణ్య, ఇస్నాపూర్ 10వ వార్డు కౌన్సిలర్ రాహుల్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు నారాయణపేట పదో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ జయశ్రీ భాజపాలో చేరారు. హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సమక్షంలో కాషాయం కండువా కప్పుకొన్నారు. నారాయణపేటలో మొత్తం 24 స్థానాలకు భాజపా 11 స్థానాలు గెలుచుకుంది. స్వతంత్ర అభ్యర్థి చేరికతో భాజపా సభ్యుల సంఖ్య 12కి చేరింది. దీంతో నారాయణపేట మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికలో ఎక్స్ అఫిషియో ఓటు కీలకం కానుంది. ఇప్పటికే బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్‌కు చెందిన ఇద్దరు, భాజపాకు చెందిన ఒక కౌన్సిలర్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అక్కడ మొత్తం 34 స్థానాలు ఉండగా.. కాంగ్రెస్‌కు 14, బీఆర్ఎస్‌కు 14, స్వతంత్రులకు 5, భాజపాకు 1 స్థానం దక్కాయి. దీంతో ఆ పార్టీ బలం 17కు చేరింది. ఈ నెల 16న ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక నిర్వహించనున్నారు. మరోవైపు జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మున్సిపాలిటీని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఫార్వర్డ్ బ్లాక్‌కు చెందిన 8 మంది కౌన్సిలర్లు హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వడ్డేపల్లి శ్రీనివాస్ నేతృత్వంలో కౌన్సిలర్లు కుర్వ పావని, శారద, మంజుల, యుగేందర్‌రెడ్డి, దేవమ్మ, విజయ్‌భాస్కర్, జయశ్రీ, తిమ్మప్ప నగరానికి చేరుకొని సీఎంతో భేటీ అయ్యారు. అనంతరం మీడియాతో కౌన్సిలర్లు మాట్లాడుతూ.. తాము కాంగ్రెస్ పార్టీలో చేరట్లేదని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసమే సీఎంను కలిసినట్లు చెప్పారు. తెలంగాణ జాగృతి పార్వర్డ్ బ్లాక్ ద్వారా పోటీ చేసింది. అయితే అభివృద్ధికి సహకరిస్తామని సీఎం హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# సిఎం, డిప్యూటి సిఎంల ఫోటోల మార్ఫింగ్

### రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు

విజయవాడ,ఫిబ్రవరి14 :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై జరుగుతున్న సామాజిక మాధ్యమాల దుష్ప్రచారంపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన లేదా తప్పుదోవ పట్టించే రీతిలో పోస్టులు పెట్టినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసిన వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాజశేఖర్ రావు అనే వ్యక్తి సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, మార్ఫింగ్ చేసిన ఫొటోలను ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు.

# సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

### సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని

హైదరాబాద్,ఫిబ్రవరి14 : సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషులు సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు

.

## అత్తాపూర్‌లో అడ్వకేట్ దారుణ హత్య

### కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు

**హైదరాబాద్,ఫిబ్రవరి14 :** నగరంలోని అత్తాపూర్‌లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్‌లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్‌పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్‌ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్‌కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్‌పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్‌లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్‌తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృతంగా గాలిస్తున్నారు.

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్దం

**హైదరాబాద్,ఫిబ్రవరి14 :** తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

### ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
### అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

**హైదరాబాద్,ఫిబ్రవరి14:** తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఊర్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# శైవక్షేత్రాలకు భక్తుల రాక

## శ్రీశైలంలో పెరిగిన రద్దీ

విజయవాడ,ఫిబ్రవరి14 :మహాశివరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. శైవ క్షేత్రాలకు భక్తులు చేరుకుంటున్నారు. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీస్ యంత్రాంగం, భక్తులను క్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీశైల మల్లికార్జున స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన 'పాగాలంకరణ' ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలని డీఐజీ ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందేలా చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నుంచి ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మచిలీపట్నం డిపో మేనేజర్ బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసిద్ధ క్షేత్రాలైన పెదకళ్లేపల్లికి 15 బస్సులు, ఐలూరుకు 10 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. భక్తులపై అదనపు భారం పడకుండా, స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను స్వయంగా పరిశీలించిన డిపో మేనేజర్.. ప్రయాణికుల భద్రత విషయంలో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. గ్యారేజీలో ఉన్న బస్సుల కండిషన్‌ను



తనిఖీ చేశారు.

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్
సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం
మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్,ఫిబ్రవరి14(ఆర్ఎన్ఎ): మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే.. కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు.



ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

---------

# సీల్డ్ కవర్‌లో ఎమ్మెల్యేలే ప్రోగ్రెస్ రిపోర్ట్

### మారకపోతే మీకే నష్టం తప్పదు ఎమ్మెల్యేకు బాబు గట్టి హెచ్చరిక

**అమరావతి,ఫిబ్రవరి14 :** ఎమ్మెల్యేల పనితీరు మారకపోతే వారికే నష్టమని, సీఎం నారా చంద్రబాబు నాయుడు తన పాలనా శైలిపై మరోసారి స్పష్టత ఇచ్చారు. 1995-96లో తన పాలనలో ఉన్న నిక్కచ్చితత్వాన్ని మరోసారి పునరావృతం చేస్తానని ఆయన ప్రకటించారు. పార్టీ ఎమ్మెల్యేలు, నేతల పనితీరును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, వారికి సీల్డ్ కవర్లలో నివేదికలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నివేదికల ద్వారా వారిని వారికే అద్దంలో చూపిస్తున్నామని, మారకపోతే వారికే నష్టమని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు శనివారం అమరావతిలో పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశంలో ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. '1995-96 మాదిరిగానే నిక్కచ్చిగా ఉంటా. 9 అంశాల్లో సర్వే చేయించి నివేదికలు ఇస్తున్నా. సీల్డ్ కవర్లలో ఇచ్చే ఈ నివేదికల ద్వారా ఎమ్మెల్యేల పనితీరు, లోపాలను స్పష్టంగా చూపిస్తున్నాం. మారకపోతే వాళ్లకే నష్టం' అని చంద్రబాబు అన్నారు. ఇక నుంచి ఎమ్మెల్యేల పనితీరుపై అత్యంత కఠినంగా వ్యవహరించనున్నానని సీఎం పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ పనితీరుపై సీఎం చంద్రబాబు నాయుడు సంతృప్తి వ్యక్తం చేశారు. 'లోకేష్ పని లోకేష్ చేస్తున్నారు, నా పని నేను చేస్తున్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యంగా మంగళగిరి చేనేత చీరలకు లోకేష్ కల్పిస్తున్న అంతర్జాతీయ బ్రాండింగ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# ప్రదోష కాలమే పరమశివుడికి ప్రీతికరం

### ఆ సమయంలోనే పూజలు చేస్తే మంచిది

వేములవాడ, ఫిబ్రవరి14 :తిథులలో త్రయోదశి, చతుర్దశి చాలా ప్రత్యేకమైనవి. శివరాత్రికి సంబంధించినంత వరకు 'ప్రదోష' కాలం చాలా ముఖ్యం. అంటే రాత్రి కాలం అని అర్థం. రాత్రి వేళ ప్రదోషంతో ప్రారంభమవుతుంది. అంటే... సాయంత్రం ఆరు నుంచి ఏడు గంటల మధ్య సమయం అన్నమాట. ఈ సమయంలో పరమేశ్వరుడిని పూజించినా, శివ పంచాక్షరీ ధ్యానం చేసినా మానసిక ప్రశాంతత లభిస్తుంది. విద్యార్థుల్లో జ్ఞాపకశక్తి పెరుగుతుంది. ఇక, త్రయోదశికి మన్మథుడు, చతుర్దశికి కలి పురుషుడు అధిపతులు. వీరిరువురినీ నియంత్రించే శక్తి ఒక్క పరమేశ్వరుడికే ఉంది. అలాగే బుధ, గురువారాలు బుద్ధికీ, మాటకీ సంకేతం గనక... రోజూ కాకపోయినా ఈ రోజుల్లో, ఆ తిథుల్లో ప్రదోషకాలంలో శివారాధన చేయాలని చెబుతారు. 'ఓం నమః శివాయ' అని స్మరిస్తే చాలు కరిగిపోతాడు పరమశివుడు. భక్తితో ఓ సుమం సమర్పించినా సంతుష్టుడవుతారు. ఇక స్వామికెంతో ప్రీతి కరమైన ప్రదోష కాలంలో పూజిస్తే విశేష ఫలితాలు ఉంటాయి. ప్రదోషమంటే పాప నిర్మూలన. తెలిసీ తెలీక చేసే పాపకర్మల వల్ల ప్రతిబంధకాలను కొని తెచ్చుకున్నట్లవుతుంది. దాంతో పురోభివృద్ధికి ఉన్న అవకాశాలు పరిమితమౌతాయి. ఆ పాపకర్మలు నిర్జీవం కావాలంటే, దానికి తగ్గ పుణ్యకర్మలు చేయాలి. పరమశివుడు ప్రమథ గణాలతో కొలువయ్యుండే ప్రదోషకాలంలో శివుని స్మరిస్తే మన పాప కర్మల ఫలాన్ని తాను స్వీకరించి కష్టాలను తొలగిస్తాడనేది భక్తుల నమ్మకం. అందుకే ఉపవాసంత తరావత ప్రదోష కాలంలో అభిషేకాలు చేయాలి.

# చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

### కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత

నిజామాబాద్,ఫిబ్రవరి14 : టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆర్ఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్?ఎస్? ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుండ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు, ఎక్స్ అఫీషియో సభ్యులు కీలకం కానున్నారు.

# కరీంనగర్ మేయర్ పీఠం బిజెపిదే

### కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
### ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
### కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,ఫిబ్రవరి14 : అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజెక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్రమంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడుతూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

### ఈ గింజలు రోజూ తింటే..

# కొలెస్ట్రాల్ కరగడంతో పాటు,క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది..!





హెల్తీ ఫ్రూట్స్ లిస్ట్‌లో మొదట ఉండే పండ్లలో బొప్పాయి ఒకటి. ఈ పండు తరచుగా తీసుకుంటే.. మన శరీరానికి ఎన్నో పోషకాలను అందిస్తుంది.బొప్పాయిలో విటమిన్-ఎ, బి, సి, ఇ, కెలతోపాటు క్యాల్షియం, మెగ్నీషియం, జింక్, ఫోలేట్ వంటి పోషకాలు ఉంటాయి. బొప్పాయిలోని పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలను పరిష్కరిస్తాయి. బొప్పాయి పండు మాత్రమే కాదు.. బొప్పాయి గింజలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణుల చెబుతున్నారు. మనం వేస్ట్ అని బయట పారేసే బొప్పాయి గింజలు.. అనేక అనారోగ్యాలు దరి చేరకుండా రక్షిస్తాయి. బొప్పాయి గింజలు తీసుకుంటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇప్పుడు తెలుసుకుందాం.

**ఈ పోషకాలు ఉంటాయి..**

బొప్పాయి గింజల్లో ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు మెండుగా ఉంటాయి. వీటిలో జింక్, ఫాస్పరస్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్, కాల్షియం వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. బొప్పాయి గింజల్లో ఒలీక్ యాసిడ్, పాలీఫెనాల్స్ వంటి మోనోఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్‌లు, శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్, ఫ్లేవనాయిడ్స్ ఉంటాయి. ఈ పోషక విలువలు మీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

**బరువు తగ్గుతారు..**

బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియకు మద్దతు ఇస్తుంది. మీ శరీరం నుంచి వ్యర్థాలను సులభంగా తొలగిస్తుంది. ఫైబర్ మీ జీవక్రియ మెరుగ్గా జరిగేలా తోడ్పడుతుంది. మీ శరీరం అదనపు కొవ్వును నిల్వ చేయకుండా నిరోధిస్తుంది. బొప్పాయి గింజలు తీసుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది.

**గట్ హెల్త్‌కు మంచిది..**

బొప్పాయి గింజల్లో కార్పైన్ ఉంటుంది. ఇది మీ పేగులలో పురుగుల, బ్యాక్టీరియాను చంపుతుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది, జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి గింజల్లోని అధిక ఫైబర్ పేగుల కదలికలను నియంత్రిస్తుంది.

**కొలెస్ట్రాల్ కరుగుతుంది..**

బొప్పాయి గింజల్లోని ఫైబర్ శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. బొప్పాయి గింజల్లో ఒలీక్ యాసిడ్, ఇతర మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తాయి.

**ఎన్ని తినాలి..**

ఒక రోజులో 1 గ్రాముయ/ 5 బొప్పాయి గింజల కంటే ఎక్కువ తినకూడదని నిపుణులు చెబుతున్నారు. బొప్పాయి గింజలు పచ్చివి కూడా తినొచ్చు, పొడర్ రూపంలోనూ తీసుకోవచ్చు. కానీ, వీటిని తీసుకునే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

**క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది..**



బొప్పాయి గింజల్లో పాలీఫెనాల్స్ ఉంటాయి, ఇవి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి అనేక రకాల క్యాన్సర నుంచి మనల్ని రక్షిస్తాయి. క్యాన్సర్‌కు దూరంగా ఉండాలంటే.. 5 నుంచి 6 బొప్పాయి గింజలను పొడి చేసిత మీ ఆహారంలో, టీ చేసుకుని తాగండి.

ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది..

బొప్పాయి గింజల్లో విటమిన్ సి, ఆల్కలాయిడ్స్, ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి ఇతర సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లమేటరీలుగా పనిచేస్తాయి. గౌట్, ఆర్థరైటిస్, కీళ్ల నొప్పులు ఉన్నావారు బొప్పాయి గింజలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**నెలసరి నొప్పి తగ్గిస్తుంది..**

బొప్పాయి గింజ్లో ఉండే కెరోటిన్.. ఈస్ట్రోజెన్ హార్మోన్ ఉత్పత్తిని నియంత్రించడంలో సహాయపడుతుంది.. బొప్పాయి గింజలు ఋతుక్రమాన్ని ప్రేరేపించడంలో, దాని క్రమబద్ధతను పెంచడంలో తోడ్పడతాయి. నెలసరి సమయంలో నొప్పిని తగ్గించడానికీ.. బొప్పాయి గింజలు సహాయపడతాయి.



# విటమిన్ డి ట్యాబ్లెట్స్ వేసుకుంటున్నారా.. జాగ్రత్త..



శరీరంలో ఎముకలు, దంతాలు, కండరాలని హెల్దీగా ఉంచడంలో విటమిన్ డీ కీ రోల్ పోషిస్తుంది. పిల్లల్లో రికెట్స్, ఎముకల సమస్యలు రాకుండా ఉంటుంది. కండరాల సమస్యలు రాకుండా ఉంటుంది. ఎముకల నొప్పుల రాకుండా చూస్తుందని యూకె నేషనల్ హెల్త్ సర్వీసెస్ చెబుతోంది.

అమెజాన్ ఎలక్ట్రానిక్స్ బడ్జెట్ బజార్ ఎ అమెజాన్‌లో అందుబాటు ధరలకే హై క్వాలిటీ గాడ్జెట్స్ ఢ ఎలక్ట్రానిక్స్ విటమిన్ డి తక్కువగా ఉంటే..

**విటమిన్ డి తక్కువగా ఉంటే..**

శరీరంలో విటమిన్ డి తక్కువగా ఉంటే బోన్స్ డెన్సిటీ తగ్గుతుంది. ఇది బోలు ఎముకల సమస్యలు, పగుళ్ళ ప్రమాదానికి కారణమవుతుంది. ఈ కారణంగా పిల్లల్లో రికెట్స్ సమస్యకు దారి తీస్తుంది. ఇది పిల్లల్లో ఎముకల సమస్యలు రావడానికి కారణమవుతుంది. మధుమేహం, హై బీపి, క్యాన్సర్ వంటి సమస్యలు కూడా విటమిన్ డితో సంబంధమున్నట్లుగా నిపుణులు గుర్తించారు. మార్చి చివర్లో, ఏప్రిల్ ప్రారంభం నుండి సెప్టెంబర్ చివరి వరకూ విటమిన్ డి పుష్కలంగా లభిస్తుంది.

**లక్షణాలు ఏంటంటే..**

లాయిడ్స్ ఫార్మసీ ప్రకారం, శరీరంలో విటమిన్ డి స్థాయిలు ఇమ్యూనిటీకి చాలా మంచిది. విటమిన్ డి కారణంగా ఫ్లూ, జలుబు, సాధారణ ఇన్ఫెక్షన్స్‌ని ఎదుర్కోవడంలో విటమిన్ డి హెల్ప్ చేస్తుంది. మీరు రెగ్యులర్‌గా సిక్ అవుతుంటే, ఆరోగ్య సమస్యలు వస్తుంటే తగినంత విటమిన్ డి లేదని అర్థం. తరచుగా హెల్త్ ప్రాబ్లమ్స్ రావడమే కాకుండా కొన్ని లక్షణాల ద్వారా కూడా విటమిన్ డిని లోపాన్ని గుర్తించొచ్చు. అవేంటంటే..

అలసట

**తగినంత నిద్ర లేకపోవడం**

ఎముకల నొప్పి

డిప్రెషన్

జుట్టు రాలడం

కండరాల బలహీనత

ఆకలి లేకపోవడం

ఏం తినాలంటే..

చీనా ప్రకారం, సూర్యరశ్మికి, ఆరోగ్యకరమైన, హెల్దీ ఫుడ్ తీసుకోవడం వల్ల సరిపడా విటమిన్ డి అందుతుంది. అయినప్పటికీ, చలికాలంలో సూర్యరశ్మి లేని కారణంగా






ఎండ తగలదు. దీంతో విటమిన్ డి సరిగ్గా అందక లోపం ఉంటుంది.

**సప్లిమెంట్స్ ఎక్కువగా తీసుకుంటే..**

చీనా ప్రకారం, ప్రజలు ఆహారం నుండి తగినంత విటమిన్ డి పొందడం కష్టం కాబట్టి, ప్రతి ఒక్కరూ పాలిచ్చే వారు డాక్టర్ సలహాతో విటమిన్ డి సప్లిమెంట్స్ తీసుకోవడం ముఖ్యం.

కానీ, ఎక్కువగా సప్లిమెంట్స్ తీసుకోవడం వల్ల శరీరంలో కాల్షియం ఎక్కువగా పేరుకుపోతుంది. ఇది ఎముకలని బలహీనపరుస్తుంది, మూత్రపిండాలు, గుండెను దెబ్బతీస్తుంది.?

**ఎంత తీసుకోవాలంటే..**

సంవత్సరాల వయస్సు నుండి పిల్లలు, గర్భిణీలు, పాలిచ్చే స్త్రీలు సహా పెద్దలు, విటమిన్ డి లోపం ఉన్నవారికి రోజుకి 10 మైక్రోగ్రాముల విటమిన్ డి అవసరం. 1 సంవత్సరముల వయస్సు వరకు పిల్లలకు రోజుకు 8.5 నుండి 10 మైక్రోగ్రాముల విటమిన్ డి అవసరమని హెల్త్ బాడీ చెబుతోంది.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

**విటమిన్ డి ఏయే ఫుడ్స్‌లో ఉంటుందంటే..**

చేపలు..

ఆయిలీ ఫిష్, సాల్మన్

సార్డినెస్, హెర్రింగ్

మాకేరెల్, రెడ్ మీట్

లివర్, గుడ్డు పచ్చసొన

ఫోర్టిఫైడ్ ఫుడ్స్..ఫ్యాట్ ఫుడ్స్, సెరల్స్.

ఎండ, విటమిన్ డి ఎక్కువగా ఉండే ఆహారాలు తినడం మాత్రమే కాదు.. రోజువారీ విటమిన అవసరాన్ని తీర్చుకునే మార్గాలు కాదు..



# అట్లీ-అల్లు అర్జున్ మూవీ సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం





ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ÷-లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ - అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## లోకేశ్ కకనగరాజ్ హీరోగా డిసి

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.



# కుల్దీప్ లేకుండా భారత్ మ్యాచ్ గెలవలేదు

### టీమిండియా లిటిల్ మాస్టర్ సునీల్ గవాస్కర్





ఫిబ్రవరి 15న పాకిస్థాన్‌తో భారత్ తదుపరి మ్యాచ్ జరగనున్న నేపథ్యంలో, రెండు దేశాల అనుభవజ్ఞులు తమ తమ జట్లపై సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. పాకిస్థాన్‌తో జరిగే హై-వోల్టేజ్ టీ20 ప్రపంచ కప్ మ్యాచ్ కోసం టీమిండియా తన ప్లేయింగ్ ఎలెవెన్‌లో కీలక మార్పు చేయాలని సునీల్ గవాస్కర్ సూచించారు. స్పిన్‌కు అనుకూలమైన కొలంబో పిచ్‌పై భారత్ గెలవాలంటే, అర్ష్‌దీప్ సింగ్ స్థానంలో ఈ పవర్ ఫుల్ స్పిన్నర్‌ను ఖచ్చితంగా జట్టులోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌కు ముందు భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, లెజెండరీ వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ భారత జట్టు యాజమాన్యానికి ఒక ప్రధాన సూచన చేశారు. ఎడమచేతి వాటం ఫాస్ట్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ ప్రస్తుతం ఫామ్‌లో లేదని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. నమీబియాతో జరిగిన చివరి మ్యాచ్‌ను వివరిస్తూ, నమీబియా బ్యాట్స్‌మెన్స్ అర్ష్‌దీప్‌ను ఓడించిన విధానం, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పూర్తి ఓవర్లు కూడా బౌలింగ్ చేయించలేకపోయాడని, పాకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో అతని స్థానంలో స్పిన్నర్‌ను ఆడించాలని ఇది సూచిస్తుందని అన్నారు. హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే బౌలింగ్ చేస్తున్నప్పుడు అర్ష్‌దీప్ తన నాలుగు ఓవర్లు పూర్తి చేయలేదని సునీల్ గవాస్కర్ తెలిపారు. కెప్టెన్‌కి అతనిపై ఉన్న నమ్మకం సన్నగిల్లిందని స్పష్టంగా తెలుస్తుంది. పాకిస్తాన్ లాంటి బలమైన జట్టుతో పోటీ పడేటప్పుడు, ఒత్తిడిలో పరుగులు లీక్ చేసే బౌలర్‌తో మీరు రిస్క్ తీసుకోలేరంటూ ఎత్తిచూపాడు. గవాస్కర్ ప్రకటన సాధారణమైనది కాదు, ఎందుకంటే అతను తరచుగా జట్టు ప్రదర్శనను నిశితంగా పర్యవేక్షిస్తుంటాడు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లు ఎల్లప్పుడూ ఒత్తిడితో కూడిన ఆట అని, శ్రీలంక పిచ్‌లు, ముఖ్యంగా కొలంబోను స్పిన్నర్లకు స్వర్గధామంగా భావిస్తారని సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. కుల్దీప్ యాదవ్ మణికట్టు స్పిన్ పాకిస్తాన్ మిడిల్ ఆర్డర్‌ను నాశనం చేసే అవకాశం ఉందని గవాస్కర్ నొక్కి చెప్పాడు.భారత్ ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో ఆడినప్పుడల్లా వారు విజయం సాధించారని చరిత్ర చూపిస్తుందని ఆయన అన్నారు. కుల్దీప్ యాదవ్ మ్యాచ్ విన్నర్ అని, అతను లేకుండా పాకిస్థాన్‌ను ఓడించడం కష్టమని ఆయన అన్నారు. హార్దిక్ పాండ్యా మొదటి ఓవర్ వేయడం చూస్తే, పాకిస్తాన్ మ్యాచ్ కోసం అర్ష్‌దీప్ స్థానంలో జట్టు యాజమాన్యం ఇప్పటికే ఎవరిని ఎంపిక చేస్తుందో అర్థం అవుతుందని గవాస్కర్ అన్నారు. జట్టులో కుల్దీప్ ఉండటం బౌలింగ్ కు వైవిధ్యాన్ని జోడించడమే కాకుండా వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ లతో కలిసి పాకిస్తాన్ ఆటగాళ్లను ట్రాప్ చేయగలడు. దీనిని పాకిస్తాన్ బ్యాటర్స్ అధిగమించడం కష్టమని నిరూపించవచ్చు. కుల్దీప్ ను మాత్రమే కాకుండా వరుణ్ చక్రవర్తిని కూడా సునీల్ గవాస్కర్ ప్రశంసించారు. వరుణ్ తక్కువ ఓవర్లు బౌలింగ్ చేసినప్పటికీ, అతని వికెట్ తీసే సామర్థ్యం స్పష్టంగా కనిపించిందని ఆయన అన్నారు. వరుణ్, కుల్దీప్ కలిసి బౌలింగ్ చేస్తే పాకిస్తాన్ బ్యాటింగ్ కుప్పకూలిపోతుందని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఆర్థికంగా బౌలింగ్ చేసి వికెట్లు తీసిన అక్షర్ పటేల్ ప్రదర్శనను కూడా ఆయన ప్రశంసించారు. ఇంతలో, టీం ఇండియాకు మరో శుభవార్త ఏమిటంటే, ఓపెనర్ అభిషేక్ శర్మ కడుపు ఇన్ఫెక్షన్ నుంచి కోలుకున్నాడు. పాకిస్థాన్‌తో జరిగే ఎంపికకు అందుబాటులో ఉంటాడు. వరుణ్ చక్రవర్తి స్వయంగా ఈ విషయాన్ని ధృవీకరించాడు. ప్రస్తుత పరిస్థితుల్లో కుల్దీప్ యాదవ్‌ను ప్లేయింగ్ ‌ఒ×లో చేర్చడం అత్యంత వివేకవంతమైన నిర్ణయం అని సునీల్ గవాస్కర్ తేల్చిచెప్పారు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, కోచ్ గౌతమ్ గంభీర్ గవాస్కర్ సలహాను ఎలా పాటిస్తారో చూడాలి.

### సమాలోచనలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్
### నలుగురు కీలక ప్లేయర్లను బరిలోకి దిగే చాన్స్
### నేడు కొలంబోలో పాక్ తో ఇండియా మ్యాచ్

## పాకిస్తాన్ తో కీలక మ్యాచ్ కోసం టీమిండియా కసరత్తు

2026 టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌తో జరిగే కీలక పోరుకు భారత జట్టు సిద్ధంగా ఉంది. ఈ బ్లాక్‌బస్టర్ మ్యాచ్ కోసం కోచ్ గౌతమ్ గంభీర్ ఓ మాస్టర్ ప్లాన్ రూపొందించాడు. ప్లేయింగ్ ఎలెవెన్‌లో ఒకేసారి నలుగురు మ్యాచ్ విన్నింగ్ స్పిన్నర్లను రంగంలోకి దింపేందుకు సిద్ధమయ్యాడు. అంటే, ఫిబ్రవరి 15న కొలంబోలో జరిగే మ్యాచ్‌లో కోచ్ గౌతమ్ గంభీర్ తన స్పిన్ అస్త్రాలను పాకిస్థాన్ జట్టుపై ప్రయోగించేందుకు సిద్ధమయ్యాడు. భారత స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ పూర్తిగా ఫిట్ గా ఉన్నాడు. జట్టులో చేరాడు. నమీబియాతో జరిగిన మ్యాచ్‌లో సుందర్‌కు ఆడే అవకాశం రాలేదు. కానీ, కోచ్ గౌతమ్ గంభీర్ ఈ యువ స్పిన్ ఆల్ రౌండర్‌ను పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో నేరుగా బరిలోకి దించవచ్చని భావిస్తున్నారు. సుందర్ తన బౌలింగ్ తోనే కాదు, బ్యాటింగ్ ఆర్డర్‌లో భారీ షాట్లు కూడా కొట్టగలడు. ఇది మ్యాచ్‌లో కీలకం అవుతుంది.2026 టీ20 ప్రపంచ కప్‌లో తొలి రెండు మ్యాచ్‌ల్లో భారత చైనామన్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇవ్వలేదు. అయితే, కుల్దీప్ యాదవ్ ఆర్. ప్రేమదాస స్టేడియంలో పాకిస్థాన్‌పై ఆడే ఛాన్స్ ఉంది. పాకిస్తాన్‌తో జరిగిన 3 టీ20 మ్యాచ్‌ల్లో కుల్దీప్ 8 వికెట్లు పడగొట్టాడు. అదే సమయంలో 6.58 ఎకానమీ రేటును కూడా కొనసాగించాడు. అందుకే కోచ్ గౌతమ్ గంభీర్ కుల్దీప్‌ను ఎలాగైనా ఆడించాలని కోరుకుంటాడు. గతంలో పాకిస్తాన్ బ్యాట్స్‌మెన్‌ను ఇబ్బంది పెట్టిన ఆర్. ప్రేమదాస పిచ్‌పై కుల్దీప్ యాదవ్ భారత్‌కు గేమ్ ఛేంజర్‌గా నిరూపించబడవచ్చు. భారత జట్టు వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్ పాత్ర పాకిస్తాన్ పై చాలా ముఖ్యమైనది కానుంది. ఎందుకంటే, అక్షర్ తన ఎడమ చేతి వేలు స్పిన్ తో పాకిస్తాన్ ను ఇబ్బంది పెట్టడమే కాకుండా, బ్యాట్ తో భారీ ఇన్నింగ్స్ ఆడే సామర్థ్యం కూడా కలిగి ఉన్నాడు. పాకిస్థాన్‌తో జరిగే బిగ్ మ్యాచ్‌లో అక్షర్ పటేల్ తన నాలుగు ఓవర్లలో వీలైనన్ని ఎక్కువ వికెట్లు తీయాలని లక్ష్యంగా పెట్టుకుంటాడు. కోచ్ గౌతమ్ గంభీర్ మాస్టర్ ప్లాన్ ప్రకారం, అక్షర్ ఈ ప్రయత్నంలో కీలక ఆటగాడు కావొచ్చు.కుడిచేతి వాటం మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ చాలా మంది బ్యాట్స్‌మెన్‌లకు అర్థం కాదు. అయితే, స్పిన్-ఫ్రెండ్లీ ఆర్. ప్రేమదాస పిచ్‌పై, వరుణ్ మరింత ప్రమాదకరమైన బౌలర్‌గా మారవచ్చు. పాకిస్థాన్‌తో జరిగిన నాలుగు టీ20ఐలలో వరుణ్ కేవలం మూడు వికెట్లు మాత్రమే తీసుకున్నప్పటికీ, 2026 ప్రపంచ కప్‌లో తన గణాంకాలను మార్చుకోవాలని చూస్తున్నాడు. 2026లో భారతదేశం తరపున ఐదు



మ్యాచ్‌ల్లో వరుణ్ ఎనిమిది వికెట్లు పడగొట్టాడు. అతని ఎకానమీ రేటు కేవలం 7.72 మాత్రమే.


Editor, Publisher Printer & Owner : MITIKELA URUKUNDU, PLOT NO.37, NEAR MS.9, RK VILLAS, PASUPULA ROAD, PASUPULA POST, KURNOOL, ANDHRA PRADESH - 518002.
Printed at : M K PUBLICATION AND OFFSET PRINTERS 86/297/5, MAHA LAKSHMI NAGAR, KURNOOL, ANDHRA PRADESH - 518002., Regd: RNI No.APTEL/25/A0055